క్లుప్తంగా

అనంతపద్మనాభస్వామికి ప్రత్యేక పూజలు



పూజలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో కొలువై ఉన్న శ్రీ అనంతపద్మనాభస్వామి వారికి మంగళవారం పౌర్ణమి సందర్భంగా అర్చకులు పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ, ధర్మకర్తల మండలి, సిబ్బంది, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గం

నేరేడుచర్ల : నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నేరేడుచర్ల పట్టణ నూతన కార్యవర్గాన్ని మంగళవారం పట్టణంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా కాపర్తి శ్రీను, ప్రధాన కార్యదర్శిగా జంపాల శ్రవణ్‌కుమార్, కోశాధికారిగా దేవులపల్లి కార్తీక్, ఉపాధ్యక్షులుగా కేతువరపు రాంప్రసాద్, తిరుమలగిరి నాగయ్య, సహాయ కార్యదర్శులుగా సమ్మెట వెంకన్న, మొగరాల ఉదయ్, మోడిసిన మెట్ల రాజు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు మొగరాల వాసు, జంపాల వెంకన్న, సతీష్, నాగయ్య, సైదులు, లక్ష్మణ్, ధనమూర్తి, కృష్ణ, వీరబాబు, శివ, తిరుమలగిరి నాగేశ్వర్‌రావు, నాని తదితరులు ఉన్నారు.


మంచి ఆహార అలవాట్లతో ఆరోగ్యం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ట్రైనర్ శ్రీలత

నేరేడుచర్ల : మంచి ఆహార అలవాట్లను అలవరుచుకుంటేనే ఆరోగ్యం మన చేతుల్లో ఉంటుందని, అనారోగ్యాన్ని కలిగించే ఆహారానికి దూరంగా ఉండాలని ఇంపాక్ట్ క్లబ్ నేరేడుచర్ల హరివిల్లు శాఖ నారి సెల్ డైరెక్టర్ వీరవల్లి శ్రీలత అన్నారు. మంగళవారం నేరేడుచర్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మాదక ద్రవ్యాల వినియోగంపై కలిగే నష్టాలను వివరించారు. కోరికలను నియంత్రించుకుంటే మానసిక ప్రశాంతత, శారీరక ఆరోగ్యం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ట్రైనర్ కొత్త లక్ష్మణ్, వైద్యాధికారిని పున్నా నాగిని, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సల్వాది శ్రీనివాస్, హెల్త్ సూపర్‌వైజర్ ధనమ్మ, దైద వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్ జీఎం నరసయ్య, విద్యా రచన అంజలి, ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.

టీ సేఫ్ యాప్‌పై అవగాహన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న షీటీమ్ ఎస్‌ఐ మల్లేష్

కోదాదరూరల్ : టీసేఫ్ యాప్‌పై విద్యార్థులు, మహిళలు అవగాహన కలిగి ఉండాలని షీటీమ్ ఎస్‌ఐ మల్లేష్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని భారత్ పబ్లిక్ స్కూల్‌లో షీ టీమ్, సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు.. సామాజిక మాధ్యమాలు, గంజాయి, గేమింగ్ లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలన్నారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలను గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి అడిగినప్పుడు చెప్పవద్దని అన్నారు. మహిళలు వేధింపులకు గురైతే 87126 86056 నంబర్‌కు, సైబర్ మోసాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంత్రిప్రగడ శ్రీధర్‌బాబు, షీటీమ్ సిబ్బంది కవిత, సాయి జ్యోతి, నాగేంద్రబాబు తదితరులు ఉన్నారు.

పిల్లల సంరక్షణ, దత్తతపై అవగాహన

మునగాల : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం బాలరక్ష భవన్ సిబ్బంది మీరా, శ్రీలక్ష్మిలు పిల్లల సంరక్షణ, దత్తతపై ఆశావర్కర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అక్రమ దత్తతపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండలంలో ఎక్కడైన ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటే వెంటనే సంబంధిత శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందని వారు వివరించారు. మండల వైద్యాధికారి, సూపర్‌వైజర్, హెల్త్ అసిస్టెంట్, క్షేత్రస్థాయి సిబ్బంది, బాలరక్ష భవన్ సిబ్బంది పాల్గొన్నారు.

అలుగుకు గండ్లు.. రైతులకు తిప్పలు

- వృథాగా పోతున్న సారంగేశ్వరస్వామి చెరువు నీరు
- పొలాలకు వెళ్లే డొంకలో నిలిచి రాకపోకలకు అంతరాయం
- మరమ్మతులు చేపట్టాలని రైతుల వేడుకోలు



శ్రీసారంగేశ్వరస్వామి చెరువు అలుగు నుంచి వృథాగా పోతున్న నీరు



డొంకలో నిలిచిన చెరువు నీరు

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీసారంగేశ్వర స్వామి చెరువు శివారు నుంచి పొలాలకు వెళ్లే డొంకలో నీరు నిలిచి రాకపోలకు ఏళ్ల తరబడి స్థానిక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. శ్రీసారంగేశ్వరస్వామి చెరువు శివారు వద్ద అలుగుకు గుర్తుతెలియని వ్యక్తులు ఐదేళ్ల క్రితం రెండు చోట్ల గండ్లు పెట్టారు. దీంతో చెరువు నీరు డొంక, కింద పొలాలు మీదుగా వృథాగా పోతోంది. డొంక నాలుగు అడుగులకు పైగా లోతుగా ఉండడం నీరు నిలవడంతో గ్రామానికి చెందిన రైతులు గత్యంతరం లేక ఐదారు కిలో మీటర్ల దూరం ప్రయాణించి సాగర్ ఎడమ కాల్వ కట్ట మీదుగా తమ పొలాలకు వెళ్లివస్తున్నారు. ఒకప్పుడు ఈ డొంక నుంచి పొలాలకు నిత్యం రాకపోకలుండేవని, ప్రస్తుతం ఈ దారిలో వెళ్లాల్సి వస్తే ద్వి చక్ర వాహనాలు, ట్రాక్టర్లు దిగబడుతున్నాయని అంటున్నారు. డొంకపై కల్వర్టు నిర్మిస్తే సమస్య పరిష్కారమవుతుందని రైతులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చెరువు అలుగుకు పూర్తి స్థాయి మరమ్మతులు చేయించి, వాగు ప్రాంతంలో కల్వర్టును నిర్మించాలని నడిగూడెం రైతులు కోరుతున్నారు.

చెరువు అలుగుకు మరమ్మతులు చేపట్టాలి



ఐదేళ్ల కిందట గుర్తుతెలియని వ్యక్తులు చెరువు అలుగుకు గండ్లు పెట్టారు. దీంతో చెరువు నీరు వృథాగా పొలాల మీదుగా పోతోంది. దీంతో పొలాల వద్దకు వెళ్లడానికి ఇబ్బందికరంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి అలుగుకు మరమ్మతులు చేయించి, కల్వర్టు నిర్మించి రైతుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలి.

– మేకల మల్లయ్య, రైతు, నడిగూడెం

‘స్థానిక’ ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలి



బీఎస్పీ జిల్లా నేతలను సన్మానిస్తున్న స్థానిక నాయకులు

హుజూర్‌నగర్ : బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని ఆ పార్టీ జిల్లా ఇంచార్జి కొండమీది నరసింహారావు, జిల్లా అధ్యక్షుడు ఎర్ర రాంబాబు అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో బీఎస్పీ నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీకి ఏనుగు గుర్తు కేటాయించిందని తెలిపారు. ఓటర్లు వారి అమూల్యమైన ఓటును అమ్ముకోకుండా ఆధిపత్య కుల పార్టీలకు బుద్ధి చెప్పాలని వారు కోరారు. తొలుత నాయకులు వారిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు అమరవరపు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు రూప కొండయ్య, కోశాధికారి పెదపంగ సురేష్ బాబు, కార్యదర్శులు హుస్సేన్, రమేష్ గరిడేపల్లి మండల కన్వీనర్ మద్దూరు సైదులు తదితరులు పాల్గొన్నారు.

కుమురం భీంను ఆదర్శంగా తీసుకోవాలి



కుమురం భీం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డబ్ల్యూహెచ్‌ఓ జ్యోతి తదితరులు

కోదాదరూరల్ : ఆదివాసీల ఆత్మగౌరవం కోసం కుమురం భీం చేసిన పోరాటం మరువలేనిదని, ఆయనను యువత, విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని గిరిజన ఆశ్రమ పాఠశాల డబ్ల్యూహెచ్‌ఓ, హెచ్‌ఎం కె.నాగజ్యోతి అన్నారు. మంగళవారం కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లో గల గిరిజన ఆశ్రమ పాఠశాలలో కుమురంభీం వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కుమురంభీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై దాడి అమానుషం



నేరేడుచర్ల : జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న నాయకులు

కోదాడ : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై న్యాయవాది దాడి చేయడం అమానుషమని, ప్రజాస్వామ్యవాదులంతా దీనిని ఖండించాలని కోరుతూ స్వేరోస్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి కోదాడలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేయడాన్ని నిరసిస్తూ కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం విధులు బహిష్కరించారు. కార్యక్రమాల్లో చెరుకుపల్లి కిరణ్, చింతా బాబు మాదిగ, న్యాయవాదులు ఉయ్యాల నర్సయ్య నాగుబండి కృష్ణమూర్తి, యడ్లపల్లి వెంకటేశ్వర్లు, పాలేటి నాగేశ్వరరావు, నవీన్, చలం, రంజాన్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

జడ్జిపై దాడిని ఖండిస్తూ రాస్తారోకో

నేరేడుచర్ల : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై సీనియర్ న్యాయవాది దాడికి ప్రయత్నించడాన్ని ఖండిస్తూ మంగళవారం నేరేడుచర్లలో కోదాడ– జడ్చర్ల జాతీయ ప్రధాన రహదారిపై అఖిల పక్ష నాయకులు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ మాట్లాడుతూ.. సనాతన ధర్మం పేరుతో ప్రధాన న్యాయమూర్తిపై దాడికి ప్రయత్నించడం దురదృష్టకరమని అన్నారు.



కోదాడ : అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న నాయకులు

భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో జిలకర రామస్వామి, చిలకరాజు శ్రీనువాస్, నాగేందర్, మంద భిక్షం, కలీం, హుస్సేన్, నాగార్జున, నాగరాజు, వాస పల్లయ్య, అంబటి భిక్షం, కరుణాకర్, మల్లయ్య, రామ్మూర్తి, శ్రీను, ముత్తయ్య, చంద్రయ్య, ఉపేందర్ శ్రీనివాస్ ఉన్నారు.

దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

మోతె : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్‌పై దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని స్వేరోస్ సూర్యాపేట జిల్లా కోశాధికారి జిల్లపల్లి శివకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృత్తం కాకుండా చూడాలని కోరారు.

నియామక పత్రాలు అందజేత

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీకంఠమహేశ్వరస్వామి సురమాంబ మందిరంలో మంగళవారం జై గౌడ సంఘ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆ సంఘం పట్టణ ఉపాధ్యక్షుడిగా కె.హరికృష్ణ, సహాయ కార్యదర్శిగా బి.పృథ్వీ, కార్యవర్గ సభ్యులుగా రాంబాబు, శేషును నియమిస్తూ నాయకులు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు హరీష్ గౌడ్, హరికృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మఠంపల్లి : సాధారణ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. మంగళవారం మఠంపల్లి మండల కేంద్రంలో జరిగిన పూలకొట్ల కార్మికుల సంఘం (సీఐటీయూ అనుబంధం) 2వ మహాసభకు ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కోలపూడి నాగరాజు, ఉపాధ్యక్షుడిగా ప్రవీణ్, కార్యదర్శిగా కందుకూరి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా రామకృష్ణ, కోశాధికారిగా సామ్రాజ్యం, కమిటీ సభ్యులుగా నాగా, రామకుమారి, మరియమ్మ, సైదులు, తదితరులను ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్‌రన్‌మియా, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాళోతు బాలునాయక్, పూలకొట్ల కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

పాలకవీడు : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని పార్టీ మండల అధ్యక్షుడు నరినాయక్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను ఎంపిక చేసి జాబితాను జిల్లా స్థాయి నేతలకు పంపామని, పార్టీ ఎవరిని సూచించినా గెలిపించుకుంటామని అన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ ఎన్నికల ఇంచార్జి, కన్వీనర్ శ్రీనివాస్, నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, విజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, శేషగిరిరావు, శ్రీను, లక్ష్మణ్‌నాయక్, సైదులు, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



పాలకవీడు : మాట్లాడుతున్న నరినాయక్

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

గరిడేపల్లి : కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకురావాలని బీజేపీ మండల అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో నిర్వహించిన జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని జెడ్పీటీసీ, అన్ని ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామాలకు వచ్చే నిధుల గురించి ప్రతి ఒక్కరికీ తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, ఉమామహేశ్వరరావు, కృష్ణయ్య పాల్గొన్నారు.

నేడు యూరియా పంపిణీ

మునగాల : మునగాల గ్రామపంచాయతీ పరిధిలో గతంలో టోకెన్లు తీసుకున్న రైతులకు బుధవారం ఉదయం 8గంటల నుంచి రైతు వేదిక వద్ద యూరియా అందించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి బుంగా రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తమ ఆధార్‌కార్డు జీరాక్స్‌తో పాటు టోకెన్‌లు తీసుకువచ్చి యూరియా తీసుకోవాలని కోరారు. బుధవారం కొత్త టోకెన్లు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

నరసయ్యకు నివాళి



నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ మాజీ ఎంపీటీసీ, సీపీఎం సీనియర్ నాయకుడు పాశం నరసయ్య ఆశయాలను సాధించాలని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో నరసయ్య మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు వి.సైదులు, పి.హుస్సేన్, శీలం శ్రీను, వెంకటనారాయణ, వెంకటరెడ్డి, వీరస్వామి, వీరబాబు, వెంకటి పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి పంచామృతాభిషేకం



హుజూర్‌నగర్ : పూజలో పాల్గొన్న భక్తులు



నేరేడుచర్లలో..

హుజూర్‌నగర్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దివ్య క్షేత్రంలో మంగళవారం ఆంజనేయస్వామికి పంచామృతాభిషేకం నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా ఆలయంలోని మూలవిరాట్లకు, శ్రీగోదా అమ్మవారికి, ఆళ్వార్లకు, శ్రీ అనంత పద్మనాభస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయస్వామికి పంచామృతాభిషేకం, 108 తమలపాకులచే ఆకుపూజ, గంధ సింధూరం పూజలు చేశారు. పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాదాల నివేదన గావించారు. కార్యక్రమంలో గుండా జనార్దన్ పద్మ, సకినాల రజనీకాంత్ అమల దంపతులు, ఆలయ ఈఓ, చైర్మన్, ధర్మకర్తలు, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు

నేరేడుచర్ల : పట్టణంలోని శ్రీవిజయదుర్గ ఆలయంలో గల ఆంజనేయుడికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు బృంధావనం శ్రీరామ నర్సింహతేజ పంచామృతాభిషేకాలు అనంతరం పుష్పాలంకరణ జరిపారు. ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, తాటికొండ సత్యనారాయణరెడ్డి, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, మాశెట్టి సైదయ్య, మోహన్, సుధాకర్‌రెడ్డి, నాగయ్య, భానుప్రతాప్, వెంకట్‌రెడ్డి, కొణతం విజయలక్ష్మి, మాశెట్టి నాగలక్ష్మి, మాశెట్టి విశాలాక్షి, వనజరెడ్డి, అరుణ, పద్మ, సునిత తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారం తీసుకోవాలి

హుజూర్‌నగర్ : గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సోవమ్మ అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ పరిధిలోని గోవిందపురంలో గల అంగన్‌వాడీ కేంద్రం– 1లో పోషణ మాసోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, చిరు ధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శాంత, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలి

- ఎస్పీ నరసింహ



చిలుకూరు పోలీస్ స్టేషన్‌లో రిజిస్టర్ పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ నరసింహ

చిలుకూరు : ఫిర్యాదుదారులకు చట్టప్రకారం న్యాయం చేయాలని ఎస్పీ కె.నరసింహ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రిజిస్టర్లను పరిశీలించి మాట్లాడారు. మండలంలో ఎలాంటి అక్రమ వ్యాపారాలు జరగకుండా నిఘా ఉంచాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రణాళికతో పని చేయాలని ఆదేశించారు. మహిళల భద్రత విషయంలో వేగంగా స్పందించాలన్నారు. ఆయన వెంట స్థానిక ఎస్‌ఐ సురేష్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

కలిసొచ్చే శక్తులతో స్థానిక ఎన్నికల్లో పనిచేస్తాం

- సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి



మునగాల : సీపీఎం మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న నాగార్జునరెడ్డి

మునగాల : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీతో కలిసొచ్చే శక్తులతో కలిసి పనిచేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకుడు చందా చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం నీతి, నిజాయితీగా పనిచేసే వ్యక్తులను స్థానిక సంస్థల ఎన్నికల్లో బలపరిచి గెలిపించాలని ఆయన కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే యోచనను సీపీఎం స్వాగతిస్తుందన్నారు. ప్రజాస్వామ్య హక్కులు, రాజ్యాంగ హక్కులను బీజేపీ హరిస్తుందని కావున స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఓడించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ములకలపల్లి రాములు, పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి, షేక్ సైదా, బచ్చలకూరి స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు వీరబోయిన వెంకన్న, డి.స్టాలిన్‌రెడ్డి, సుంకర పిచ్చయ్య, బి.ఉపేందర్, జూలకంటి కొండారెడ్డి, డి.జ్యోతి, వెంకటకోటమ్మ, బ్రహ్మం, ఎం.గోపయ్య, ఎస్.నర్సయ్య, మల్లారెడ్డి, లింగయ్య పాల్గొన్నారు.

‘స్థానిక’ ఎన్నికల్లో సీపీఎంను గెలిపించాలి

చిలుకూరు : స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ములకలపల్లి రాములు కోరారు. మంగళవారం మండలంలోని కొండాపురం గ్రామంలో జరిగిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో డబ్బు, మద్యం వంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రజా పక్షాన నిలబడే సీపీఎంకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జె. నరసింహారావు, మండల కార్యదర్శి నాగాటి రాములు, మండల కమిటీ సభ్యులు గట్టు లింగయ్య, బుడిగెం రామారావు, ఎగ్గడి లింగయ్య, కిరణ్ కోటయ్య, రామారావు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



చిలుకూరు : వాల్మీకి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, సిబ్బంది



నేరేడుచర్ల : వాల్మీకి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి, సిబ్బంది

నేరేడుచర్ల : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరులో..

చిలుకూరు : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ముక్కపాటి నరసింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.

వేములూరు ప్రాజెక్టు కాలువ గండ్ల పరిశీలన

మఠంపల్లి : మండలంలోని వేములూరు ప్రాజెక్టు ఎడమ కాలువకు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పడిన గండ్లను నీటిపారుదల వర్క్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని మంచ్యాతండా, వరదాపురం తదితర ప్రాంతాలలో కాలువకు గండ్లు పడి సాగునీరు వృథాగా పోతుందని స్థానిక రైతులు, నాయకులు ఇచ్చిన ఫిర్యాదు చేయడంతో ఈఈ, డీఈల ఆదేశాలతో కాలువ గండ్లను పరిశీలించినట్లు తెలిపారు. గండ్ల కొలతలు తీసి ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు. త్వరలో కాలువ గండ్లకు మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, నాయకులు మాళోతు బాబునాయక్, రూపావత్ శ్రీనునాయక్, నీటిపారుదల లష్కర్ కోటాలు, తదితరులు పాల్గొన్నారు.



మంచ్యాతండా వద్ద కాలువ గండిని పరిశీలిస్తున్న అధికారులు, రైతులు

క్రికెట్ విజేతలకు బహుమతుల ప్రదానం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

కోదాడ : పట్టణ పరిధిలోని కట్టకొమ్ముగూడెం రోడ్డులో గల గ్రౌండ్‌లో గత మూడు రోజులుగా గాంధీనగర్‌కు చెందిన మురళి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల విజేతలకు మంగళవారం నిర్వాహకులు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి రూ.20 వేలను మీసాల నాని టీం, ద్వితీయ బహుమతి రూ.17 వేలను బుడిగం భరత్ టీం, మూడవ బహుమతి రూ.10 వేలను సాలార్‌జంగ్‌పేట టీం, నాలుగో బహుమతి రూ.6 వేలను గాంధీనగర్ కిశోర్ టీంలు గెలుచుకున్నాయి. వీరికి ట్రోఫీతో పాటు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సుందరి వెంకటేశ్వర్లు, సంపెట సుధాకర్, శరత్‌కుమార్, షరీఫ్, పంది తిరపతయ్య, గంధం పాండు, ఏపూరి రాజు, ఏర్పుల రాజు, ప్రకాశ్ నారాయణ, కుర్రి నాగరాజు, కుడుముల లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమంలో సీతారామయ్య పాత్ర మరువలేనిది



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు

గరిడేపల్లి : కమ్యూనిస్టు ప్రజా ఉద్యమాల్లో మేదరమెట్ల సీతారామయ్య పాత్ర మరువలేనిదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు అన్నారు. మంగళవారం గరిడేపల్లి మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో నిర్వహించిన మేదరమెట్ల సీతారామయ్య 28వ వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. మధ్య తరగతి రైతు కుటుంబంలో పుట్టిన సీతారామయ్య.. తెలంగాణలో పీడిత ప్రజల విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాగిన ప్రజా సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారని ఆయన తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం బలమైన స్థానాల్లో పోటీ చేయాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. అనంతరం మేదరమెట్ల సీతారామయ్య చిత్రపటానికి పార్టీ నాయకులతో కలిసి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సైదులు, నరసింహారావు, హుస్సేన్, యానాల సోమయ్య, తుమ్మల సైదయ్య, భిక్షం, వలి, మైబెల్లి, భిక్షం, శ్రీను, శేఖర్, సుశీల, రామారావు తదితరులు పాల్గొన్నారు.

